


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శుక్రవారం 11 జూలై 2025 8 పేజీలు







# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం..!

- ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన..
- భూ భారతి పోర్టల్ లో డేటా ఎంట్రీ..
- ఆగస్టు 15 నాటికి సమస్యలకు పరిష్కారం..??

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు రైతుల నుంచి భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. అయితే వీటిని పూర్తిస్థాయిలో ఆన్ లైన్ చేసి భూ భారతితో భూ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ దాదాపుగా పూర్తి కావొచ్చింది. ఆగస్టు 15 నాటికి రైతుల దరఖాస్తులకు పరిష్కారం చూపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. 2లో

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య బోధన్**

బోధన్ పట్టణం జూనియర్ కాలేజ్ మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొక్కలు నాటారు. పెద్దఎత్తున పాల్గొన్న విద్యార్థులు వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పరివరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయడంవెనుక ఉన్న ముఖ్యమైన బాధ్యత గురించి తెలియజేశారు. మొక్కలు నాటడం ద్వారా మేము ప్రకృతిని పరిరక్షించి, భవిష్యత్తుకు మంచి వాతావరణాన్ని అందించవచ్చు అని యువతకు ప్రేరేపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శరత్ రెడ్డి, దాము, గంగా శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## పేదలకే ప్రభుత్వ పథకాలు

- కళ్యాణలక్ష్మీషాది ముబారక్ చెక్కుల పంపిణీ
- అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**

అర్హులైన పేదవారికే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అదేశించారు. గురువారం మండలంలోని మదన్ పల్లి గ్రామంలో బోర్ వెల్ పనులకు భూమి పూజ చేశారు.వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామంలో గల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ (మిగతా 2లో)

## గురు పౌర్ణమి వేడుకల్లో పోచారం దంపతులు

**సూర్య -బాన్సువాడరూరల్**

గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా పలు ఆలయాల్లో పూజ లు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం నెమ్లి సాయిబాబా ఆలయం, కల్కి చెరువు వద్ద సాయిబాబా ఆలయం, బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాలను పోచారం శ్రీనివాస్ రెడ్డి అయన సతీమణి పుష్పతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం గురువులు, శారద ఉపాసకులు (మిగతా 2లో)



# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం..!

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూభారతి చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. సర్వే నెంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల వెల్లడించారు.594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించావన్నారు. ఇందులో 8,27,230 దరఖాస్తులు



వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూ భారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూ భారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# పేదలకే ప్రభుత్వ పథకాలు చెక్కుల పంపిణీ

**(మొదటి పేజి తరువాయి)**

మండల కేంద్రంలో గల రైతు వేదికలో కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను 71 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.అధికారులపై గుస్సా తహసీల్దార్,ఎంపీడీవో కార్యాలయాల ముందు ఉన్న ఫ్లెక్సీను చూసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఒక్కసారిగా అధికారులపై కోపం వ్యక్తం చేయడం జరిగింది.ప్రభుత్వ కార్యాలయాల లేదా పార్టీల కార్యాలయాల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ పార్టీలకు చెందిన నాయకులవి కూడా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలు పెట్టకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.వెనువెంటనే కార్యాలయ సిబ్బంది ఫ్లెక్సీని తొలగించడం జరిగింది.

**- అధికారులతో సమీక్ష సమావేశం**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాక్లూర్ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.కబ్జాకు గురైన ఇరిగేషన్ భూములను గుర్తించి కబ్జాలపై ఉక్కుపాదం మోపాలని,బఫర్ జోన్ లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దన్నారు.చెరువులు కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఇండ్లు కట్టుకునే విధంగా చూసే బాధ్యత అధికారులదే అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉన్న ఇసుక పాయింట్ల ద్వారా అందించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వర్ష కాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రతలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి జాగ్రత్తలపై వివరించాలన్నారు.అక్రమ మైనింగ్ జరగరకుండా సంబంధిత అధికారులు నిరంతరం నిఘా పెడుతూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అధికారుల సమీక్ష సమావేశానికి మీడియాను అనుమతించలేదు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య బోధన్**

బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించిన జమ్లం బిజెపి కార్యకర్త నాగార్జున అంత్యక్రియల్లో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



అంత్యక్రియల కోసం 30 వేల రూపాయల నగదును, క్వింటాల్ బియాన్ని వారికి అందజేశారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, కూరేళ్ల శ్రీధర్, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాయకులు గెంట శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, నర్సింలు, సాయి, వెంకటేష్, రాకేష్ గౌడ్, శ్రీను, ప్రేమ్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు, జమ్లం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.అంత్యక్రియల కోసం సహకరించిన మేడపాటి ప్రకాష్ రెడ్డికి, వడ్డీ మోహన్ రెడ్డికి, కందగట్ల రామ్ చందర్‌కి, మీకోసం సేవా సంస్థ రఘుపతి లక్ష్మయ్యకి, కూరెళ్ళ శ్రీధర్‌కి, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ధన్యవాదాలు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు తాగునీటి సమస్య తీర్చిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డు లో అంగన్వాడీ స్కూల్ వద్ద స్కూల్ పిల్లలకు గర్భిణీ స్త్రీలకు త్రాగునీరు సమస్య ఉందని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి



పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ (విక్కీ) తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే మదన్మోహన్ వెంటనే మున్సిపల్ అధికారులకు మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని చెప్పడంతో వారు సకాలంలో స్పందించి త్రాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగిందనీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ తెలిపారు. అలాగే వార్డు లో విద్యుత్ అంతరాయం ఉండడంతో విద్యుత్ సమస్య కూడా పరిష్కరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాఠకుల వినోద్ గౌడ్, మహేష్,వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ మండల విద్యాశాఖ అధికారి

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ వేణు శర్మ తనిఖీ చేశారు. పాఠశాలకు



సంబంధించిన వివిధ రిజిస్టర్ లను పిల్లలకు బోధిస్తున్నటువంటి విద్యా సామర్థ్యాలను తెలుసుకొని సంతృప్తి చెందారు. పాఠశాలలో ఉన్నటువంటి లైబ్రరీ నిర్వహణ గురించి అలాగే విద్యార్థుల పాఠ్యపుస్తకాల పంపిణీ మరియు తదితర సమస్యలపై ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## అధికారులను సన్మానించిన జాతీయ మానవ హక్కుల కమిటీ

**సూర్య రెంజల్**

నూతనంగా రెంజల్ మండల జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిటీని ఎన్నుకోవడంతో వారి సమక్షంలో మండల అధికారులు అయినటువంటి తహసిల్దార్ శ్రవణ్ కుమార్,



ఎస్సై చంద్రమోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు వేణు మాట్లాడుతూ... సమాజంలోని జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవటానికి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకై మానవ హక్కుల కమిటీ సహకారంతో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఉపాధ్యక్షులు పార్దే రమేష్, కార్యదర్శులు గంగరాజు, సాకేత్, మండల సభ్యులు నాగోజీ, ఒడ్డేన్న, నవీన్ తదితరులు ఉన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పోచారం దంపతులు

**(మొదటి పేజీ తరువాయి)**

శ్రీ శ్రీ శ్రీ మంగళ గిరి నరసింహ మూర్తి ( చేర్యాల స్వామీజీ ) ఆశీర్వాదం తీసుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కొనసాగిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ బాల్కొండ అసెంబ్లీ



నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంనకు ఎన్నికలు పెద్ద పండుగ లాంటివని ఎన్నికలు నిర్వహించుటకు భూత్ స్థాయి ఓటర్ లిస్టు అత్యంత కీలకమైనదని అన్నారు. ఇటువంటి కీలకమైన ఓటర్ లిస్టు తయారు చేయు బాధ్యత బిఎల్ఓ లకు ఉంటుందని కాబట్టి బిఎల్వోలు ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనింగ్ చెప్పు విషయాలు శ్రద్ధగా విని తప్పులు లేని ఓటర్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. అలాగే మరణించిన ఏ ఒక్క వ్యక్తి పేరు కూడా ఓటర్ లిస్ట్ లో లేకుండా చూడాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుల పేర్లు నమోదు చేయాలని ఓటర్ లిస్టులో పేరులో ఇంటి పేర్ల లో,ఇంటి నెంబర్లు తప్పులు లేని ఓటర్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య మాస్టర్ ట్రైనర్ జె. ప్రవీణ్, జి.రవి సీనియర్ అసిస్టెంట్ కిరణ్,మండల రెవెన్యూ పరిశీలకులు సదానందం, రవిదాస్ కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా చేసి త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.బేస్మెంట్ లెవెల్



వరకు ఇంటి నిర్మాణం చేసిన లబ్ధిదారులకు తొందరగా డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శి బీమ్ రావు కు ఆదేశించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బంజపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, ధీరుభాయ్, తదితరులు ఉన్నారు.

## ఈ సేవ కేంద్రంలో తనిఖీ చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**

మండలంలోని పలు గ్రామాలలో మీ సేవ సిఎస్సి కేంద్రాలను తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తనిఖీ చేపట్టారు. గురువారం రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామంలో గల సిఎస్సి సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సేవా కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తుల దారుల నుండి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు అని సమాచారం రావడంతో ప్రత్యేకంగా తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో దరఖాస్తు నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై క్రిమినల్ కేసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది సేవా కేంద్రాల నిర్వాకులు ఉన్నారు.



# ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**సూర్య మోర్తాడ్**



రామన్నపేట్ గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థినీలకు లైన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. క్లబ్ సభ్యులు కలిసి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన మద్దెల రచన, గడ్డం శివాని, దండుగుల నందిని, ని పూలమాల మాలతో సత్కరించి, శాలువాలతో సన్మానించి, అభినందిం చారు. అంతేగాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీని క్లబ్ తరపున సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. తోటి విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ లో సీటు రానందుకు బాధ పడవద్దు అన్నారు. మళ్లీ ప్రయత్నం చేస్తు, నిబద్ధతతో చదివితే మీరు కూడా సాధిస్తారని హితబోధ చేశారు. నిరుత్సాహం అనేది మనిషి జీవితంలో ఒక పెద్ద సవాల్ అని అన్నారు. ఈ నిరుత్సాహం అనే పదమే మన దరిచేరకుండా చూసుకోవాలన్నారు. అప్పుడే మనం విజయం సాధించడానికి మార్గం సులభతరం అవుతుం దన్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి క్లబ్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినీలు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు చెప్పిన చదువు, కొన్ని మెలుకువలు మాకు ఎంతో ఉపయోగపడ్డాయాన్నారు. తోటి విద్యార్థులను ఉద్దేశించి చెబుతూ, సీటు రాలేదని, బాధపడవద్దని, శ్రద్ధగా చదువుకుంటే సాధించలేనిది ఏమీ లేదని వారికి సూచించారు. కాగా లైన్స్ క్లబ్ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు సైతం మాట్లాడుతూ ఇలా విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. ప్రత్యేకంగా మా పాఠశాలకు లైన్స్ క్లబ్ వారు వచ్చి విద్యార్థులను సన్మానించి, వారి భవిష్యత్తులో ఏ విధంగా ఎదగాలనే విషయాలను విద్యార్థులకు వివరించడం, చాలా సంతోషకరమైన విషయ మని అన్నారు. పాఠశాలకు ఎలాంటి అవసర మున్నా క్లబ్ తరపున అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని క్లబ్ అధ్యక్షులు సంజీవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ మామిడాల మనోహర్, క్లబ్ సభ్యులు జాగిరపు మోహన్ రెడ్డి, ముస్కు రమేష్, భోగ లింబాద్రి, మగ్గిడి శంకర్, వాంకారి శ్రీనివాస్, తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ను పొందాలి

**- గుర్తింపు సంఖ్యతో విశేషమైన సౌకర్యాలు..! - మండల వ్యవసాయ అధికారి నదిమొద్దీన్ వెల్లడి**

**సూర్య ఎల్లారెడ్డి**



కేంద్ర ప్రభుత్వం రైతులకు అంద చేస్తున్న అనేక వ్యవసాయ సంక్షేమ పథకాలలో లబ్ది పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతీ రైతు కలిగి వుండాలని, ఎల్లారెడ్డి మండల వ్యవసాయ అధికారి నదిమొద్దీన్ అన్నారు. గురువారం సూర్య మేజర్ న్యూస్ తో చరవాణిలో మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియను మంగళవారం నుండి ప్రారంభిం చామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిస రిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని కోరారు. ఈ క్రమంలోనే తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబర్ ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబర్ అందజేయాల్సి ఉంటుందని, సంబంధిత రైతు మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలని వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి, ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుందని, కావున రైతులందరు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు. ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్, సమ్మన్ నిధి, పసల్ బీమా యోజన, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన, వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరమని రాబోయే 20 వ విడత పీఎం కిసాన్ సమ్మన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరని ఈ విషయాన్ని రైతులు గుర్తించుకోవాలని కోరారు మండలం లోని మొత్తం సుమారు14,427 రైతులు వుండగా, ఇప్పటి వరకు 6,679 మంది రైతులు నమోదు చేసుకున్నారని, మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా వెంటనే వారి వివరాలు అందించి నమోదు. చేసుకోవాలని కోరారు. రైతు వివరాల కొరకు ఏ ఈ ఓ లు , ముఖిధ్, రాజా గౌడ్, రవీందర్ లు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ రైతు వేదికలలో రైతులతో మాట్లాడుతూ వారికి గుర్తింపు సంఖ్యను వివరిస్తూ సేకరిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితర రైతులు పాల్గొన్నారు



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రం లో ని మర్రి చెట్టు దేవస్థానం వద్ద సాయి బాబా ఆలయం లో గురు పౌర్ణమి వేడుకలను గురువారం సాయి సేవా సమితి ఘనంగా నిర్వహిం చడం జరిగింది.పాటలు, భక్తితో కూడిన భజన గీతాలతో అలరిం చారు. సాయి కి హారతి పట్టి ప్రసాదం అందరికి పంచి పెట్టారు. తర్వాత విడిసి, సాయి సేవా సమితి జమ చేసిన విరాళాలతో అన్నదానం నిర్వహి ంచడం జరిగింది. దానిలో భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని సాయి బాబా ఆశీర్వదించడం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో విడిసి అధ్యక్షుడు సిద్ద రమేష్, అంజయ్య,పృథ్వీ వల్లబ్, రాజు, దయానంద్, సాయిరం, సాయరడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- మండల వైద్యాధికారి**


**సూర్య- భిక్కనూర్**



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అనారోగ్య సమస్యలు దరిచేరవని మండల వైద్యాధికారి హేమీమా చెప్పా రు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంతో పాటు, గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షల ను నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసేటప్పుడు పరిశుభ్రంగా చేతులు కడుగాలని, ప్రతిరోజు రెండు సార్లు స్నానాలు చేయాలని,పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఏఎన్ఎంలు శ్యామల, యాదమ్మ, ఆశా కార్యకర్తలు సుకన్య, నీలిమ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జిజిహెచ్ సూపరిటెండెంట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని గత కొన్ని రోజులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ వాలియా గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భ ంగా ఆయనకు పలువురు ప్రొఫెసర్లు వైద్యులు శుభాకాంక్షలు తెలియజేశారు కళాశాల సిబ్బందితోపాటు ఆయన ప్రత్యేకంగా సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే జిజిహెచ్ సూపరిండెంట్ గా డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం బాధ్యతలు చేపట్టారు ఇంతకుముందు ఇన్చార్జిగా పనిచేసిన డాక్టర్ ఫరీదా బేగం పూర్తిస్థాయి సూపరిటెండెంట్ గా వచ్చిన డాక్టర్ వెంకటేశ్వరరావుకు బాధ్యతలు అప్పగించారు ఆస్పత్రి వైద్యు లు సిబ్బంది సూపరి టెండెంట్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సూపర్ ఇండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రి లోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. కాగా కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ వాలియా జిజిహెచ్ సూపర్ ఇండియన్ నెట్ గా డాక్టర్ వెంకటేశ్వరరావును నియమిస్తూ ఇటీవల ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన విషయం మనందరికీ తెలిసిందే దీంతో వారు గురువారం రోజున బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారి వారి సిబ్బంది వారికి పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేశారు.



## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో యువకుడు ఆత్మహత్యయత్నం

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఓ యువకుడు ఆత్మహత్యయా త్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘ టన గురువారం ఉదయం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన బాలాజీ అనే యువకుడు పాలిటెక్నిక్ కు ఆనుకోని పానీ పూరి బండి నిర్వహించేవాడు. ఇటీ వల నిజామాబాద్ జిల్లా కేంద్రానికి హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన పూర్తి తర్వాత పానీ పూరీ బండి నడిపించుకుంటానని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి అడుగగా, అందుకు ట్రాఫిక్ పోలీసులు అనుమతించకపోవటంతో తీవ్ర మనస్థాపనికి గురయ్యా డు. తనకుజీవనోపాధి కల్పించే పానీ పూరీ బండిని పునరుద్ధరించాక పోవ టంతో, తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. దింతో అక్కడ ఉన్న ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు, అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా ఒక్క రోజు ముందు గానే ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓ బాధితుడు ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న సంఘటన మరువక ముందే మరో సంఘటన వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.

## ఓటరు జాబితా పై అవగాహన శిబిరం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దోమకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు దోమకొండ మరియు బీబీపేట్ రెండు మండ లాల BLO లకు ఓటరు జాబితా పై అవగాహన మరియు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమాన్ని విక్టర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సందర్శించి ఫారం6 చేర్పులు, ఫారం7 తొలగిం పులు ,ఫారం 8 మార్పులు పై అవగాహన కల్పించి, ఎప్పటికప్పుడు BLO రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు మరియు ఇట్టి ట్రైనింగ్ ప్రోగ్రా ంకు రాజంపేట నయబ్ తహసీల్దార్ సంతోష ట్రైనర్ గా వ్యవహరి ంచారు, కాగా కార్యక్రమం లో దోమకొండ తహసీల్దార్ జి సుధాకర్, నాయబ్ తహసీల్దార్ N. రేఖ మరియు దోమకొండ, బీబీపేట మండల BLO లు పాల్గొన్నారు.

# ఆషాడంలో గోరింటాకు పై వసతి గృహ బాలికల సందడే సందడి

**- గోరింటాకు తో అందం. ఆరోగ్యం...! - వసతి గృహ మ్యాట్రిన్, విజయశాంతి**

సూర్య ఎల్లారెడ్డి

అనేక ప్రత్యేకతలు వున్న ఆషాడ మాసంలో సాంప్రదాయం ను గౌరవించే మహిళలు ప్రత్యేకంగా అందం, ఆరోగ్యాన్నిచ్చే గోరింటాకు ను పెట్టుకోవడానికి ఆసక్తి చూపుతారు. వేసవి కాలం తర్వాత వచ్చే ఆషాడ మాసం కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ మాసంలోనే వారాహి ఉత్సవాలు, బోనాల పండుగలు, తొలి ఏకాదశి, గోరింటాకు పెట్టుకోవడం లాంటివి. ఆషాడం వచ్చిందంటే ఆడవాళ్ళ చేతులు ముఖ్యంగా ముత్తైదువులు, యువతులు, బాలికలు గోరింటా కు పెట్టుకోవడంతో అందంగా ఎర్రగా కనబడ తాయి. దీనిని మెహిందీ గా, దక్షిణాది వైపున మహిళలు చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకో వడం అనవాయితీగా వస్తుంది. అనాదిగా అషాడ మాసంలో అడవాళ్లు గోరింటాకు పెట్టుకోవడం. ఇది ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఇంతేకాక అందంగా కనబడుతుంది. ఆషాడం





వచ్చిందంటే తమ పరిసరాల్లో ఉన్న గోరింటాకు (మైదాకు) చెట్టు నుండి ఆకులు తెంపి, దానిని రోలులో దంచి మెత్తగా అయిన తర్వాత చేతుల కు కాళ్లకు పెట్టుకుంటారు. పలు ప్రాంతా ల్లో మహిళలంతా కలిసి గోరింటాకును పెట్టుకొని పండుగగా జరుపుకోవడం అలవాటు. పాఠశా లల్లో, చదివే బాలికలు కూడా. గోరింటా కు ఉత్సవాన్ని జరుపుకుంటారు. గోరింటాకును. ఈ ఆషాడంలో గోరింటాకు తో మహిళలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని వసతి గృహ మ్యాట్రిన్ విజయశాంతి. సూర్య మేజర్ న్యూస్ తో కాసేపు ముచ్చటించారు ఆమె మాట్లాడుతూ గోరింటాకు తో ఔషధ గుణాలు కలిగిన గోరింటాకును పెట్టు కోవడం వల్ల శరీరంలో ఉన్న ఉష్ణాన్ని తొలగి స్తుందని దీనితోపాటు వాతాన్ని కూడా తగ్గిస్తుంది. పూర్వం మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఆషాడ మాసంలో ఎక్కువగా పొలంలో పనిచేస్తుండ దంతో వారి పాదాలు బురదతో నిండిపోయి ఉండటం వల్ల కాళ్లలో, గోర్లలో చేరి ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం. ఉంటుందనీ. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. అరికాలుకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. ఈ " కారణంగా గోరింటాకును పలు ప్రాంతాల్లో ఆడవారితో పాటు మగవారు కూడా అరికాలికి పెట్టుకుంటారు. చాలామంది మహిళలు గోరింటాకును తలపైన వెంట్రుకలకు పెట్టుకుంటారు. దీనివల్ల వెంట్రుకల కుదుళ్ళు గట్టిపడతాయని తలకు ఎలాంటి ఇబ్బంది పెట్టే సూక్ష్మక్రిములు ఉండవని తలనొప్పి కూడా రాదని అన్నారు,ఆషాడ మాసంలో గోరింటాను. పెట్టుకొని చేతులు ఉండవని అన్నారు.గోరింటాకు మహిళలకు చాలా ఇష్టం ఆషాడ మాసంలో తప్పనిసరిగా ప్రతి మహిళ చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని దానివల్ల ఆరోగ్యం అందం వస్తుందని ఇది మహిళలకు ఇష్టమని పేర్కొన్నారు ఆషాడం గోరింటాకు ప్రోగ్రాం లో పలువురు బాలికలు, వసతి గృహ మహిళా సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య వృత్తిని కనుమరుగు కాకుండా కాపాడు కోవాలి

**-తెలంగాణ రాష్ట్ర ఫిషరిష్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్**

సూర్య,లింగంపేట్


మత్స్యవృత్తిని కనుమరుగు కాకుండా కాపాడుకుంటు ఆర్థికంగా బలోపేతం కావాలని మత్స్యకారులకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీష్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ సూచించారు.ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మత్స్య రైతు దినోత్సవం పురస్కరించుకొని పాల్గొని తెలంగాణ మత్స్య సమగ్ర అభివృద్ధి పుస్తకం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో కేంద్ర మంత్రి ద్వారా విడుదల చేసే ఈ పుస్తకం,మత్స్య రైతులు చేతుల మీదుగా విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు.18 రాష్ట్రాల్లో ఎక్కడ లేని హక్కు మన తెలంగాణలో మన ముదిరాజులకు,బెస్త వారికి మాత్రమే చేపలు పట్టే హక్కు ఉన్నదని దీన్ని ఉపయోగించు కోవాలన్నారు.మళ్ళీ ఆంధ్రవాల్లు వచ్చి మత్స్య సాగు చేసుకునే కాలం రానివ్వకుండా చూడాల్సిన



బాధ్యత మనదేనన్నారు.మనకు సంబంధించిన మత్స్య పుస్తకాన్ని చదువుతూ మత్స్య హక్కులు తెలుసుకోవాలన్నారు.6000 వేల మత్స్య సంఘాలలో 4500 మత్స్య సంఘాలు ముదిరాజులవేనన్నారు.కొందరు కోర్టుకు వెళితే 1964 సంవత్సరం జీవోలో మన ముదిరాజుల పెరేవుందన్నారు.ప్రభుత్వం ఐదుగురు సభ్యుల కమిటీ వేస్తే రాష్ట్ర హై కోర్టు తీర్పు ముదిరాజులు, బేస్తవాల్లె చేపలు పట్టాలని తీర్పు ఇచ్చిందన్నారు. అందుకే మన హక్కులు కాపాడు కొవాలన్నారు. మన ముదిరాజు బిడ్డ మత్స్య శాఖకు మంత్రి అయ్యడన్నారు.మన జాతి వల్ల మీకు అధికారం దొరికిందని చెప్పి పనిచేయించు కోవాలన్నారు. సభ్యత్వం రాని గ్రామాలకు మనం సభ్యత్వం సాధించాలన్నారు.అనంతరం తెలంగా ణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షు డు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్, ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర యువత డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్, మత్స్యకారుల హక్కులపై మాట్లాడా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సాయిబాబా ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయి కుమార్, శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్, పోతాయిపల్లి అధ్యక్షుడు సంద బాలయ్య, రాజా రాం బాలరాజ్, శేఖర్, హనుమ ంతు,దాసరి పరువయ్య,కిషన్,విట్టల్, బండ రమేష్,వివిధ గ్రామాల నుండి వచ్చిన మత్స్యకా రులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు హాజరుకావాలని ప్రభుత్వ సలహాదారుకు ఆహ్వానం

సూర్య- బిక్కనూర్



మండలంలోని భాగిర్తి పల్లి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయంలో ఈనెల 13వ తేదీ ఆదివారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకా వాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి తన సొంత ఖర్చుతో విగ్రహాన్ని అందించిన షబ్బీర్ అలీకి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ పల్లెర్ల సంతోష్ కుమార్ గుప్త, ఆలయ కమిటీ సభ్యులు స్వామి, రాజం, అశోక్, మధు, యశ్వంత్ తదితరులు ఉన్నారు

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

సూర్య - మోపాల్

నిజామాబాద్ నగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోనగర్ లో ఈ ప్రమాదం సంభవి ంచింది. స్క్రాప్ గోదాంలో ఒక్క సారిగా భారీగా



మంటలు చెలరేగాయి. అలాగే పక్కన ఉన్న భీరువాలు తయారీ చేసే గోదాంలోకి మంటలు వ్యాపించాయి. దింతో స్థానికులు తీవ్ర భయాందోళ నకులకు గురి అయ్యారు. వెంటనే అగ్ని మాపాక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. డిస్ట్రిక్ ఫైర్ ఆఫిసర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో రెండు ఫైర్ ఇంజన్ల తో సుమారు పది మంది సిబ్బంది ఘటన స్థలానికి చేరుకు న్నారు. తీవ్రం గా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా ప్రమాదంలో రూ. 10లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు స్టేషన్ ఫైర్ ఆఫిసర్ శంకర్ తెలిపారు. షర్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని చెప్పారు.

## అంగన్వాడి పాఠశాలకు నల్ల కలెక్షన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు..!

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో గురువారం అంగన్వాడీ పాఠశాలకు నీటి కలెక్షన్ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వార్డులోని అంగ



న్వాడి పాఠశాలకు గత కొన్ని నెలలుగా నీటి కనెక్షన్ లేకపోవడంతో అంగ న్వాడీ కి వెళ్లే చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో సమస్యను పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ దృష్టికి తీసుకురావడం తో.వారు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు సమస్యను వివరించారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. మున్సిపల్ కమిషనర్ మహేష్ దృష్టికి తీసుకెళ్లగా.. అంగన్వాడి పాఠశాలకు నీటి కనెక్షన్ కోసం మున్సిపల్ సిబ్బందితో నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఏడవ వార్డు కాంగ్రెస్ నాయకులు కుక్కల ప్రశాంత్, బెస్త సతీష్, హీరాలాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

**- మొక్కలు జీవకోటికి ప్రాణాధారం....!**

**– ఎఫ్ ఆర్ వో, చరణ్ తేజ, ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

సూర్యఎల్లారెడ్డి

జీవకోటికి మొక్కలే ప్రాణా ధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ జీవదాన్ పాఠశాలలో గురువారం



ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమానికి ఎఫ్ ఆర్ వో చరణ్ తేజ , ఎంపీడీవో అతినారపు ప్రకాష్ గురు వారం హాజరైన స్థానిక విద్యాధికారి లింగాపురం రాజులు తో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజలు, సమన్వయంతో పనిచేసి వన మహో త్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వన మహోత్స వంలో ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాల్లో మొక్కలు నాటేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ మేనేజర్ వాసంతి, జీవధాన్ పాఠశాల ప్రిన్సిపాల్, అటవీ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువు నాగరాజ్ గౌడ్ దంపతులను శాలువాతో సన్మానం

**- డి.ఎస్.పి సుంకర శ్రీనివాసరావు**

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక వైశ్య భవన్ లో నిర్వహిస్తున్న యోగా కేంద్రం లో గురుపూర్ణిమ పురస్కరించుకొని




గురువారం యోగా గురువు నాగరాజు గౌడ్ దంపతులను ఎల్లారెడ్డి డి.ఎస్.పి సుంకర శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనే కాకుండా ఎల్లారెడ్డి చుట్టుపక్కల గ్రామాలలో యోగా ను ఉచితంగా నేర్పిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు యోగాను ప్రతి ఒక్కరు నేర్చుకుని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఆయన ఈ సందర్భం గా అన్నారు యోగ చేయడం వలన అనేక అనారోగ్యాలు మన దరిదాపుల్లోకి రాకుండా చేయగలుగు తుందని అన్నారు భారతదేశానికి పుట్టినిల్లు గా ప్రసిద్ధి చెందిన యోగ నేర్చుకోవడానికి మహిళలు, పురుషులు, ఉదయాన్నే ఒక గంట సేపు యోగా కేంద్రానికి వచ్చి సూర్య నమస్కారాలు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని తెలియజేశారు అనంతరం యోగా సభ్యులు గురు పౌర్ణిమ సందర్భంగా అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు, అడ్వకేట్ నామ శ్రీకాంత్, విశ్రాంత ఉపాధ్యాయుడు నరసింహా రావు, డాక్టర్ మారుతీ రావు, పూసల రవీందర్, మూడ దుర్గయ్య, ఉపాధ్యా యులు ఘోష్కే బాలకిషన్, జై సింగ్, మూడ విట్టల్,, భాస్కర్, శ్రీనివాస్, మహిళ ఉపాధ్యాయురాలు మాధురి, తో పాటు మహిళ సభ్యురాళ్లు పాల్గొన్నారు

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎండల...**

**సూర్య- బాన్సువాడరూరల్**

రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలనిబిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో బిజెపి పార్టీ నియోజకవర్గ స్థాయివిస్తృతస్థాయి సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్రఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల్లో కాషాయపు జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం




చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు, 420 వాగ్దానాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచే బాధ్యత భాజపా కార్యకర్తలదేన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు, బీరుగొండ, రాములు, రమేష్ తదితరులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగాపురోహితులు రఘు, వేద ప్రకాష్, పుష్ప తదితరులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోశెట్టి బిజెపి జిల్లా ఉపా ధ్యక్షులు లక్ష్మి నారాయణ,దొరబాబు. జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్,వర్ని మండల అధ్యక్షులు రమేష్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి చందూర్ మండల అధ్యక్షుడు విట్టల్, శ్రీకాంత్,పోతంగల్ మండల అధ్యక్షులు హనుమాన్లు బిజెపి సీనియర్ నాయకులు చిదుర సాయిలు, శ్రీనివాస్ రెడ్డి ప్రసాద్,మోహన్ రెడ్డి,చిరంజీవి ఉమేష్, రాజు, శంకర్,గంగారాం మక్కన్న,సున్నం సాయిలు సాయిలు, యోగి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

–BC SC ST JAC రాష్ట్ర కన్వీనర Dr విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు కామరెడ్డి జిల్లా ఆయా కు వినతి పత్రం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



BC ,SC ,ST ....JAC ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని JAC ద్వారా కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు (ముదిరాజ్ ) జిల్ల బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26,000 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి, దానిలో 22 లక్షల పైన బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుచున్నారు, వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని , కామారెడ్డి జిల్లా BC,SC,ST-JAC ఆధ్వర్యంలో , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు (ముదిరాజ్) బీసీ సంఘం జిల్లాఅధ్యక్షులు . లక్ష్మణ్ ,బోలేశ్వర్,రాజు, గంగరాజు , రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని ఉప్లూర్ గ్రామంలో శ్రీ షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని బాబా విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణభిషేకం, విశేషపంచామృత అభిషేకము, కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ బాబా ఉత్సవ విగ్రహంతో పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నందగిరి దయానంద్, పోలేపల్లి లచ్చయ్య, బద్దం గంగారెడ్డి,యెనుగందుల శశిధర్, పసుపుల రాజేందర్, పోతు మురళి,పోతు గణేష్,పెంబర్తి నరేష్ కుమార్, సాయి భక్తులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థికి బాసటగా ఉపాధ్యాయుడు


**సూర్య బాల్కొండ**



బాల్కొండ జడ్పిహెచ్ఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఓడ్నాల శ్రీనివాస్. డీటీఫ్ ఉపాధ్యాయ సంఘ బాల్కొండ మండల అధ్యక్షుడు. జిల్లా కార్యదర్శి.తన తండ్రి స్మారకార్థం తనకు తాను ఏర్పాటు చేసుకున్న ఓడ్నాల గణపతి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మైత్రి అనే విద్యార్థికి ఇతోధికంగా ఆర్థిక సహాయం అందించడం, ఆమె నర్సింగ్ కోర్స్ ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు అయ్యే ఫీజు తాను బరిస్తానని వారి సతీమణి ఉపాధ్యాయులు ఎంపీపీఎస్ శ్రీరాంపూర్ శృతిమ ఎస్ జి టీ, ముందటికి రావడం అభినందనీయమని జడ్.పి.హెచ్.ఎస్ బాల్కొండ ప్రధానోపాధ్యాయులు బాల్కొండ మండల విద్యాధికారి అయిన బట్టు రాజేశ్వర్ అన్నారు, ఓడ్నాల శ్రీనివాస్.. తాను పనిచేసే పాఠశాల విద్యార్థులకు ముఖ్యంగా తల్లి తండ్రి కోల్పోయిన విద్యార్థులకు సహాయం చేస్తూ వస్తున్నారు గతంలో తను పనిచేసిన పాఠశాలలు ప్రాథమిక పాఠశాల సావెల్, జడ్పిహెచ్ఎస్ ఏర్గట్ల, జడ్పిహెచ్ఎస్ తడపాకల్, జడ్పిహెచ్ఎస్ ముప్కాల్.. ప్రస్తుతం జడ్పిహెచ్ఎస్ బాల్కొండ.. విద్యార్థులకు తోచిన సహాయం చేస్తూ వస్తున్నారు . ఇంతవరకు తల్లి తండ్రి నీ కోల్పోయిన విద్యార్థులకు 200 మంది పైగా విద్యార్థులకు డిక్షనరీలు 300 మంది కీ నోటు పుస్తకాలు క్రీడా దుస్తులు మరియు బీద పిల్లలకు ఎస్ఎస్సి పరీక్ష ఫీజులను చెల్లించడం.. కుట్టు మిషన్ ను కూడా అందించడం జరిగింది.. తల్లి తండ్రి లేని విద్యార్థులను ఆదుకోవడంలో ఎప్పుడు తనకు తపన ఎప్పుడు ఉంటుందని శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎం ప్రశాంత్ కుమార్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి సురేష్ కుమార్,వి శ్రీనివాస్, బి శంకర్,డి రాములు, పిడి రాజకుమార్, గోపి,మురళి, పాల్గొని అభినందించడం జరిగింది.

## మునిసిపల్ అధికారులకు క్రమశిక్షణ అవసరం

**సూర్య బోధన్**



బోధన్ మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తూ పట్టణ ప్రజల ఆరోగ్యం మీద బాధ్యత తీసుకోవాలని సూచించారు. అధికారులు డ్యూటీ నిర్లక్ష్యం వల్ల లక్ష మందికిపైగా సమస్యలను ఎదుర్కొంటారని హెచ్చరిస్తూ, క్రమశిక్షణ అవసరమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పాలన కుంటుపడిరదని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్లు తూము పద్మ శరత్ రెడ్డి, ఆనంపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

## ముత్యాల పోచమ్మ ఆలయంలో ఘనంగా హెూమం..!

**- గురువులకు సన్మానం...!**

**సూర్య ఎల్లారెడ్డి**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో గురుపౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డి ముత్యాల పోచమ్మ ఆలయలో యజ్ఞ హెూమం , పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ తెలిపారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని యోగ గురువు నాగరాజుగౌడ్, తో యజ్ఞం నిర్వహించడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటీ రాజేష్ తెలిపారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ యజ్ఞం ద్వారా ఎల్లారెడ్డి పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో సంవృద్ధిగా వర్షా లు కురవాలని పంటలు బాగా పండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం ఆర్య సమాజ్ గురువు దయానంద్ కార్యకర్త, జాడే సూర్య ప్రకాష్, యోగా గురువు నాగరాజు గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆకుల కిష్టయ్య, భాస్కర్ రాజు, రిటైర్డ్ గ్రంథ పాలకులు ఎదుగని బాల కిషన్, యోగా సభ్యులు రవీందర్, దుర్గయ్య లను భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్ , బత్తిని దేవేందర్, మాజీ ఎంపిపి నక్క, గంగాధర్, జనరల్ సెక్రెటరీ, కుచులకంటి శంకర్, శ్రీను,అశోక్, ఉపాధ్యక్షులు అల్లం పండరి, మాజీ పట్టణ అధ్యక్షులు కుశల కంటి సతీష్, మాజి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, కోశాధికారి గజానంద్, సీనియర్ నాయకులు కొవ్వూరి బాల్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు శంకర్, కాశీరం, ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ తోట పోచయ్య ,తదితరులు పాల్గొన్నారు

## పిట్లం ఎంపీడీఓగా రఘు బాధ్యతలు స్వీకరణ

**సూర్య పిట్లం**



పిట్లం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా రఘు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన కమ లాకర్ బదిలీపై రెంజలక్కు వెళ్లగా, ఆయన స్థానంలో మెదక్ నుంచి బదిలీ పై రఘు పిట్లంకు వచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓ రఘుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి కృషి చేస్తానని, అందరి సహకా రంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## సృజనాత్మకత డిజిటలైజేషన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-షెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ**

**సూర్య,లింగంపేట్**



సృజనాత్మకత డిజిటలైజేషన్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని షెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ అన్నారు.ఆమె గురువారం లింగంపేట్ మండలంలోని పరుమల్ల, పరుమల్ల తాండ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్ట్ రిపోర్ట్, ఎన్రోల్మెంట్ ఫిజికల్ ఎంత ఉన్నది. యుడైస్ ప్లేస్ లో ఎంత ఉన్నది అనే విషయాన్ని గమనించడం జరిగిందన్నారు.టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఎంట్రీ ఐఎస్ఎంఎస్ పోర్టల్లో ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించడం జరిగిందన్నారు.వీరి వెంట ప్రధానోపాధ్యాయులు రాజేందర్, రాజిరెడ్డి,ఉపాధ్యాయ బృందం రాజు, వరలక్ష్మి, సవిత,రంజిత్,శ్వేత,సిఆర్పి రాజు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగవం తం చేయాలని, హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ సుభాష్ సూచించారు. గురువారం మండలంలోని ర్యాగట్లపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఇంటి నిర్మాణ విషయంలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై రోడ్డు ప్రమాదలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

## -తల్లిదండ్రులు పిల్లల నడవడికను నిత్యం గమనించాలి

### -ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డిపేట్**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, అన్నారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కళాబృందం, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఆధ్వర్యంలో మండలంలోని తాం డూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యా రులకు మాదక ద్రవ్యాల నిషేధం మత్తు పదార్థాల వనం వల్ల కలిగే అనర్థాలపై రోడ్డు ప్రమాదలపై బాల్య వివాహాలపై గురువారం, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో,బరోసా టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్, మాట్లాడుతూ ..మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేయడంతోపాటు జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతు న్నారని, నిబంధనలు పాటించక పోవడమే



అందుకు కారణమని పేర్కొ న్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవా లని, నాలుగు చక్రాల వాహనం నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు సూచిం చారు. అనంతరం బాల్యవివాహాలను ప్రోత్సహి ంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియ జేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు.మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్స రాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతు ందని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లూకోట్ సిబ్బంది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డీ, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి. U.శేషారావు లు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 77వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ అన్నారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో రెంజల్ మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో మహా ర్యాలీ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. శివాజీ చౌక్ వద్ద సభను ఏర్పాటు చేసి విద్యా ర్థులు ఉద్దేశించి మాట్లాడుతూ...జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా 1949లో ఏర్పడిన విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. జ్ఞానం,శీలం, ఏకథ ఏబీవీపీ నినాదం అని, 2024- 25 నాటికి ఈ సంస్థకు 60 లక్షలకు మంది సభ్యులు ఉండటం యువతలో ఈ విద్యార్థి సంఘానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్యార్థి రంగ సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో సైతం ముందుందని అన్నారు. దేశ రక్షణ కోసం ఆర్మీలోనైనా పని చేయాలి, లేదంటే ఏబీవీపీ లోనైనా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలు పరిష్కరించామని అందులో భాగంగానే ఎల్లారెడ్డికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కళాశాల మంజూరు,డైరీ టెక్నాలజీ పునరుద్ధరణ, డిగ్రీ కళాశాల ఆస్తులు ప్రభుత్వ పరం చేయడం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ లను ఇప్పించడం లో ఏబీవీపీ తరుపున చేసిన పోరాటలు మరువలేనిదని గుర్తుకు చేశారు. కార్యక్రమంలో ఇందూరు జిల్లా కన్వీనర్ వంజారి బాలకృష్ణ, దుర్గా దాస్, ప్రవీణ్ ,సంజయ్, సన్నీ, లక్కీ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నలంద స్కూల్లో గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని నలంద ప్రైవేట్ పాఠశాల గురు పౌర్ణమి పురస్కరిం చుకొని విద్యార్థులచే గురుపూజోత్సవం నిర్వహిం చారు. ముందుగా నలంద స్కూల్ కరస్పాండెంట్ రంగు వెంకట్ గౌడ్, డైరెక్టర్ రాజారెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పూజా కార్యక్ర మాలు నిర్వహించి విద్యార్థులకు గురు పౌర్ణమి గొప్పతనం గురించి విద్యా ర్థులకు చక్కగా వివరిస్తూ విద్యార్థులచే తల్లి దండ్రులకు పాదపూజ చేయించి తల్లిదండ్రుల ఆశీర్వాదాలు విద్యా ర్థులకు అందించేటట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయు ని,ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## - నిమ్స్‌లో కార్పొరేట్ వైద్యం

## - టి యు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్

**సూర్య-బాన్సువాడరూరల్**



జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టి యు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ పేర్కొన్నారు. గురువారం బాన్సు వాడ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశం లో మాట్లాడుతూ జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్తా మని, ఇందుకు జర్నలిస్ట్ మిత్రులు కూడా ఐక్యం గా ఉండి సమస్యలు విన్నవించాలని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిం చుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే నాయకులను గుర్తించాలని అన్నారు. హెల్త్ కార్డు, రేషన్ కార్డు గల జర్నలిస్టుల కు ఆరోగ్య సమస్యలు ఉంటే సాధ్యమై నంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని అన్నారు. మం డలాల్లో జర్నలిస్టులు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బాన్సు వాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకంగా ఉండి సమస్యలు సాధిస్తారని ప్రశంసి ంచారు. ఈ సందర్భంగా కొత్తగా బాన్సువాడ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కార్యదర్శి చందు, ఉపాధ్యక్షుడు సుందర్, సహాయ కార్యదర్శి సలీం తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, రాజేశ్, ముదాం శంకర్, సంగాయప్ప, వీరప్ప, మెయిన్, రాజేశ్వరి రెడ్డి, సుధాకర్, పోషీరామ్ , సుభాష్, అహ్మద్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 8 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో అధికారులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ శివకృష్ణ, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం,ఉపాధి పనులు కల్పించడం,వర్షాకాలం చేపట్టవలసిన శానిటేషన్ పనుల గురించి ఇందిరమ్మ ఇళ్లలో పురోగతి గురించి సమీక్ష నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు జారీ చేశారు. తరవాత స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణములో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిఓ శివచరణ్, ఏపీవో వెంకటేష్ , ఏపిఎం శ్యామ్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చేపపిల్లల పంపిణీని వెంటనే చేపట్టాలి

**సూర్య- బిక్కనూర్**



మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ వెంటనే చేపట్టాల ని,జిల్లా ముదిరాజ్ మహాసభ యువజన అధ్యక్షులు దాసరి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైన ఇప్పటివరకు ఉచిత చేప పిల్లల పంపిణీ పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని,గత ప్రభుత్వ హయాంలో వర్షాకాలం ప్రారంభం కాగానే రాష్ట్ర వ్యాప్తంగా 22 కేంద్రాల్లో చేప విత్తనాల పెంపకానికి చర్యలు చేపట్టేవారని, ఆగస్టులో చెరువులు నిండ గానే సహకార సంఘాలకు సరఫరా చేసేవారని గుర్తుచేస్తున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# మద్యానికి బానిసగా మారి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కందూరి లింగం(55) అనే వ్యక్తి గురువారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడు అతిగా మద్యం సేవించేవాడని, అలాగే ఇంట్లో వారితో గొడవ పడుతుండేవాడని, మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# వన మహోత్సవ కార్యక్రమం

**సూర్య బాల్కొండ**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వన మహో త్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాల్కొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రసూల్ బి బేగం, ఏపిఓ ఇందిరా ఈవో రజనీకాంత్ రెడ్డి ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ముప్కాల్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇమ్రాన్ ఖాన్, రవి, బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ బాల్కొండ మండలం మైనార్టీ అధ్యక్షుడు జావిద్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి పురస్కరించుకోని గురువులకు సన్మానం


**సూర్య రెంజల్**



గురు పౌర్ణమి పురస్కరిం చుకొని దైవంతో సమా నమైనటు వంటి గురు వులను సన్మానిం చుకో వడం గొప్పతనమని ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్ అన్నారు. రెంజల్ మండలంలోని నీలా ఉన్నత పాఠశాలలో 9 సంవత్సరాల పాటు పిఈటిగా సేవలందించినటువంటి నాంచారి శ్రీనివాస్ ను బినోల జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని శారద కు విద్య బుద్ధులు నేర్పినటువంటి గురు రుణం తీర్చుకునేందుకై ఉపాధ్యాయుని పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించి, గురువు పైన తనకున్న నమ్మకాన్ని చాటుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, పీడీలు రవి, సాయిబాబా, అబ్బయ్య, కుమార్, ప్రవీణ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ శిబిరం

**సూర్య పిట్లం**




పిట్లం మండల కేంద్రం లోని స్థానిక రైతు వేదిక లో గురువారం నాడు బూత్ లెవెల్ అధికారు లకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫాం 6ఏ, 7, 8 లకు సంబంధించి బీఎల్డలకు తహశీల్దార్ రాజ నరేందర్ గౌడ్ సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఓటరు నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

### దేశంలో దేవుని పేరు మీద మత రాజకీయాలు చేసి

# దేశ సంపదను అదాని అంబానీలకు దోచిపెడుతున్న బిజెపి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు నాలుగు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. మొదటి రోజు క్లాసులను బోధించడానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు క్లాస్ ప్రారంభిస్తూ ఆయన శిక్షణ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బిజెపి ఆర్ఎస్ఎస్ పుట్టకముందే ఈ దేశంలో దేవుళ్ళు ఉన్నారని దేవుళ్ళ పేరుతోటి మతం పేరుతోటి కులాల పేరుతోటి దేశంలో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ అనైక్యతకు సృష్టిస్తున్నారని



విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన 55 సంస్థలను ప్రవేట్ పరం చేశాడని దేశ సంపదను అదాని అంబానీలకు దోచిపెడుతున్నాడని పెట్టుబడిదారుల కోసం ధనవంతుల కోసం దేశ ప్రజలకు సంబంధించిన రైల్వే తో పాటు ఇతర సంస్థలను ప్రైవేటు పరం చేసిన అసలు దేశద్రోహి ఈ బిజెపి ప్రభుత్వమని విమర్శించారు. దీనిని ప్రశ్నించకుండా ప్రజలు చైతన్యవంతం కాకుండా మతం పేరుతో దేవుళ్ల పేరుతో కులాల పేరుతో అనైక్యతను సృష్టించి ఆ మత్తులో ఈ దేశ ప్రజలు మునిగేలా చేస్తున్నాడని వివరించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఈ భారతదేశం అన్ని కులాలు మతాలు ఉన్న అన్నదమ్ములు అక్కచెల్లెళ్ళుగా కలిసి ఉండే చైతన్యవంతమైన దేశమని బిజెపి నక్కజిత్తుల వేషాలు ఇక్కడ పనిచేయవు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, మోతిరాం నాయక్ కొత్త నరసింహులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ కుమార్ జిల్లాలోని పార్టీ శాఖా కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీల కార్యదర్శుల సమావేశం

**సూర్య (బీబీపేట్ )**

మండలంలో గురువారం నాడు ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతి కార్యదర్శులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో 1. ఇందిరమ్మ ఇల్లు 2. శానిటేషన్ 3. సీజనల్ వ్యాధులు 4. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం 5. వనమహోత్సవం 6. ఉపాధి హామీ 7. ఇతర అభివృద్ధి పనుల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీఓ అబ్బ గౌడ్, మండల పంచాయతీ అధికారి, సుభాష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ లహరి,ఏఈ హౌసింగ్ డాక్టర్ శిరీష,మెడికల్ ఆఫీసర్ బిబిపేట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాలువను పరిశీలించిన అధికారులు

**సూర్య- నవీపేట్**



కమలాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి తన పొలంలో నుండి కాలువను తీశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ రైతులతో కలిసి కాలువను పరిశీలించి పంచనామ నిర్వహించారు. ఆయకట్టు రైతులను విచారించగా నిజాంసాగర్ డి50/4/10 ఉప కాలువ కింద దాదాపు 250 నుండి 300 ఎకరాల వరకు సాగు భూమి కలదని ఈ యొక్క సాగు భూమికి నీటిని సరఫరా చేసే ఉప కాలువ పూడికతో నిండి రైతులు పండించే పంటకు నీరు అందక చాలా ఇబ్బందులు పడ్డామని ఈ సమస్యను అధిగమించేందుకు ఆయకట్ట కింద గల 45 మంది రైతులం ఏకమై తమ సొంత ఖర్చులతో ఉపకాల్వ పూడిక తొలగించి పంటలకు నీరు చేరే విధంగా కష్టపడి కాలువను శుభ్రం చేసుకున్నామని తెలిపారు. ఈ కాలువకు ఇరువైపుల గల 30 ఫీట్ల, రెండున్నర కిలోమీటర్ల రోడ్డు ముళ్ళ పొదలతో రాకపోకలకు ఇబ్బందిగా మారగా అందరం కలిసి స్వచ్ఛందంగా జెసిపి సాయంతో శుభ్రం చేయించి రాకపోకలు సాగిస్తున్నామని. కాలువను పరిశీలించేందుకు ఇరుపక్కల వేసిన రోడ్డు అని ఈ రోడ్డు ఎవరికి సంబంధించింది కాదని దీనిని సత్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేయడమే గాక డి50/4/10 ఉపకాల్వ ద్వారా నీళ్లు వెళ్లకుండా చేసి తన పొలం కొరకు ప్రత్యేక కాలువ తీసి కాల్వకు ఇరుపక్కల దాదాపు 35 ఫీట్ల లోతు గుంతను తీసి నీటిని నిలువ చేసి తన పొలానికే నీటిని సరఫరా చేసుకుంటున్నాడని ఆయకట్టు రైతులు ఆరోపించారు. ఇట్టి విషయమై అధికారులు పూర్తి విచారణ జరిపి సత్యనారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువ పరిశీలన కొరకు వచ్చి ఫిర్యాదుదారుడు సత్యనారాయణరెడ్డిని కాల్వ వద్దకు రమ్మని పిలువగా రాలేదని ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## మత్స్య సంపదను కాపాడుకోవాలి

### - మత్స్యశాఖ అధికారి శ్రీపతి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గురువారం జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. మత్స్యకారులందరూ తమ మత్స్య సంపదని కాపాడుకోవాలని అందులోని మెలుకువలు సూచనలు జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ, జిల్లా డైరెక్టర్ ఎర్ర సాయిలు ఎఫ్డిఓ డోలిసింగ్, సిబ్బంది ప్రవీణ, శ్వేత, సురేష్ , నరేష్ ,అఖ్తర్, కామారెడ్డి అధ్యక్షులు కొరుపల మహేందర్ ఉపాధ్యక్షులు పాక నారాయణ కార్యదర్శి కొరుపల సురేష్, డైరెక్టర్ దువ్వల సత్య ప్రకాష్ , పంపరి విజయ్ కుమార్ , బిబిపేట్ అధ్యక్షులు పంపరి శివ రాజయ్య మరియు జిల్లాలోని వివిధ గ్రామాల మత్స్యకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలపై కళాజాత

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలపై తెలంగాణ సాంస్కృత సారధి కళాకారులు కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం ఉద్దేశమని ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు,ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుందని కళాకారులు ఆట,పాటలతో అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో ఏపియం శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి,సీసీ గంగరాజు,కళాకారులు ఆకుల మహేందర్,విట్టల్ రెడ్డి, నాగరాజు,రాములు,సవిత,లత,కాశీరాం, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మాల్తుమ్మెద గ్రామంలో కళా జాతర

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాజాతర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏపిఎం జగదీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను పాటల రూపంలో వివరించడం జరిగిందన్నారు. ఉచిత బస్సు,వడ్డీ లేని రుణాలు,ప్రమాద బీమా,లోన్ బీమా,మహిళలకు సోలార్, పెట్రోల్ బంకులు వివిధ పథకాల గురించి వివరించారన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు మహేందర్,విట్టల్ రెడ్డి, నాగరాజు,సవిత,లత సీసీ దత్తు,వివోలు హేమలత,రాజు తదితరులు పాల్గొన్నారు.






## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుందర్ సింగ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి హనుమంతరావు ఆదేశాల ప్రకారం ప్రొవిషన్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం నరసన్న పల్లి రైల్వే గేట్ వద్ద గురువారం రోజున వాహనాలు తనిఖీ లో భాగంగా రెండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 550 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని హైమద్ బిన్ అసద్ అనే వ్యక్తిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని విచారించగా 550 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ కు చెందిన వ్యక్తి ప్రస్తుతం కామారెడ్డి లో నివాసం ఉంటూ అక్రమ రవాణాలకు పాల్పడుతున్న హైమాద్ బిన్ అసద్ అరెస్టు చేసి అక్రమ రవాణాకు ఉపయోగించిన హొండా ఎక్స్ట్రీమ్ %+ 17ూ% 0940 మోటార్ సైకిల్ జప్తు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు.అతని వద్ద నుండి చిన్న చిన్న పాకెట్లు రూపంలో అమ్ముతున్నాడని పక్క సమాచారం మేరకే నిఘా వేసి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ దాడులలో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుందర్ సింగ్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ బాలిరెడ్డి, అమోస్,అభిషేక్, మారుతి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ కుమార్, సరిత, అపూర్వ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువు లేకుంటే మానవ జీవిత మనగడ కష్టం

### - బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**



గురువు లేకుంటే ఈ లోకంలో వ్యక్తి యొక్క జీవిత మనగడ కష్టంగా ఉంటుందని బిజెపి లింగంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతి కుమార్ అన్నారు. గురువారం లింగంపేట్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున శెట్పల్లి గ్రామానికి చెందిన రిటైర్మెంట్ ప్రధానోపాధ్యాయులు మహారాజుల మోహన చారికి గురుపూజోత్సవం పురస్కరించుకొని శాలువ పూల మాలతో సత్కరించి వందనాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు లేని లోకం అంధకారమని అజ్ఞానమనే అంధకారం నుండి జ్ఞానమనే వెలుగు వైపు మన జీవితాన్ని నడిపించే రూపశిల్పి గురువారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి,బిజెపి నాయకులు వడ్ల ఎల్లేషం,కిసాన్ పట్టణ అధ్యక్షుడు చేపూరి పోశెట్టి,బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్,మండల ఉపాధ్యక్షుడు దురిశెట్టి రవి, పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్,భుత్ అధ్యక్షుడు బొల్లు గణేష్,మేదరి ప్రసాద్,ముకుంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను బై ఫర్ కేషన్ చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి వినతి

**సూర్య బోధన్ రూరల్**

సాలురా మండలం హున్సా గ్రామ పాఠశాలను బై ఫర్ కేషన్ చేయాలని గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి అయన నివాసం లో వినతీ పత్రాన్ని సమర్పించారు.త్వరలో పాఠశాల బై ఫర్ కెషన్ అవుతుందని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.చిరకాల కల సహకారం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో బోధన్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిల శంకర్, ఇరాయప్ప, నరేందర్, నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు గోవర్ధన్ లు పాల్గొన్నారు.



# క్రీడా అకాడమీలో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ( శాట్స్) తెలంగాణ వారి ఆధ్వర్యములోని గచ్చిబౌలి మరియు ఎల్.బి స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన క్రీడా అకాడమిలలో ప్రవేశాలకు ఎంపికలు. జరుగుచున్న ఈ కనక అర్హులైన బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము అంతేకాకుండా నేరుగా ఈనెల 15వ తేదీ నాడు సంప్రదించాలని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హాజరుకావాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె ఎస్ జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ( శాట్స్) ఆధ్వర్యంలో గచ్చిబౌలి మరియు ఎల్.బి. స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన క్రీడా అకాడమిలకు 2025-26 సంవత్సర ప్రవేశానికి హాకీ మరియు అథ్లెటిక్స్ అకాడిమి గచ్చిబౌలి లో బాలురు మరియు బాలికల (for Boys & Girls ) హ్యాండ్ బాల్ మరియు ఫుట్ బాల్ అకాడమి ఎల్.బి. స్టేడియం లో బాలురులకు (for Boys only) ప్రవేశాల కోరకు ఎంపికలను తేది.15-07-2025 మరియు 16-07-2025 నాడు నిర్వహించబడును. కావున కామారెడ్డి జిల్లాలోని అర్హులైన / ఆసక్తి 12 సం.ల నుండి 16 సం.ల వయస్సు కలిగియున్న గల బాలురు మరయు బాలికలు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని కోరడమైనది. కావున ఆసక్తి గల అభ్యర్థులు 1) Study Certificate of the present school / college, (2) Age & Birth Registration certificate from MRO & Panchayathi / Municipality / Corporation, 3) Aadhar card / any residential proof, 4) క్రీడా ధృవీకరణ పత్రాలు, (5) 10 పాస్ ఫోర్టు సైజ్ ఫోటోలతో ఒరిజినల్ మరియు జిరాక్స్ లతో తేది. 15-07-2025 మరియు 16-07-2025 నాడు ఉదయం 7.00 గంటలకు ఈ క్రింది తెలియపరిచిన ఎంపిక ప్రదేశాలకు హాజరుకాగలరు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య- బాన్సువాడ రూరల్**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. గురువారం బాన్సువాడమండలకార్యాలయంలో డివిజన్లోని అన్ని మండలాల వైద్యాధికారులు, ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు . గ్రామాల్లో ఇళ్ల పరిస రాల్లో నీరు నిలవకుండా, చెత్తాచెదారం ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లి మండలంలో పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ఎంపీడీవో బాలకిషన్ నిజామాబాద్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవోకు ఎంపీఓ రఘురాం, పంచాయతీ కార్యదర్శులు అశోక్ స్వాగతం పలికారు

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

### - లక్ష 30 వేల నగదు స్వాధీనం

**సూర్య బోధన్ రూరల్**

సాలూర మండలం ఫతేపూర్ గ్రామ శివారులోని బుధువారం రాత్రి ఓ రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి సాలురాకు చెందిన పేకాట ఆడిస్తున్న ఇలియాస్ తో పాటు పేకాట ఆడుతున్న నాభాజ్, ప్రతాపరెడ్డి, మెట్పల్లి కి చెందిన చేని రవీందర్, రానంపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ లను పట్టుకోగా, యూసుఫ్, శివ, సాయి, సుభాష్ రెడ్డి, ప్రమోద్ అను ఐదుగురు వ్యక్తులు పారిపోయారని, దొరికిన వారి వద్ద నుండి లక్ష 30 వేల 680 రూపాయలు 5 బైకులతో పాటు తొమ్మిది సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని వారు తెలిపారు. ఈ రైట్ చేసిన వారిలో సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్సై విటల్, హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుళ్లు సుభాష్ మరియు నరేష్ లు పాల్గొన్నారు



## బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కొనసాగిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంనకు ఎన్నికలు పెద్ద పండుగ లాంటివని ఎన్నికలు నిర్వహించుటకు భూత్ స్థాయి ఓటర్ లిస్టు అత్యంత కీలకమైన దని అన్నారు. ఇటువంటి కీలకమైన ఓటర్ లిస్టు తయారు చేయు బాధ్యత బిఎల్ఓ లకు ఉంటుందని కాబట్టి బిఎల్వోలు ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనింగ్ చెప్పు విషయాలు శ్రద్ధగా విని తప్పులు లేని ఓటర్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. అలాగే మరణించిన ఏ ఒక్క వ్యక్తి పేరు కూడా ఓటర్ లిస్ట్ లో లేకుండా చూడాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుల పేర్లు నమోదు చేయాలని ఓటర్ లిస్టులో పేరులో ఇంటి పేర్ల లో,ఇంటి నెంబర్లు తప్పులు లేని ఓటర్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య మాస్టర్ ట్రైనర్ జె. ప్రవీణ్, జి.రవి సీనియర్ అసిస్టెంట్ కిరణ్,మండల రెవెన్యూ పరిశీలకులు సదానందం, రవిదాస్ కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా చేసి త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.బేస్మెంట్ లెవెల్ వరకు ఇంటి నిర్మాణం చేసిన లబ్ధిదారులకు తొందరగా డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శి బీమ్ రావు కు ఆదేశించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బంజపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, ధీరుభాయ్, తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య బోధన్**

బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించిన జమ్లం బిజెపి కార్యకర్త నాగార్జున అంత్యక్రియల్లో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం 30 వేల రూపాయల నగదును, క్వింటాల్ బియ్యాన్ని వారికి అందజేశారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, కూరేళ్ల శ్రీధర్, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాయకులు గెంట శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, నర్సింలు, సాయి, వెంకటేష్, రాకేష్ గౌడ్, శ్రీను, ప్రేమ్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు, జమ్లం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.అంత్యక్రియల కోసం సహకరించిన మేడపాటి ప్రకాష్ రెడ్డికి, వడ్డీ మోహన్ రెడ్డికి, కందగట్ల రామ్ చందర్‌కి, మీకోసం సేవా సంస్థ రఘుపతి లక్ష్మయ్యకి, కూరెళ్ళ శ్రీధర్‌కి, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఈ సేవ కేంద్రంలో తనిఖీ చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**

మండలంలోని పలు గ్రామాలలో మీ సేవ సిఎస్సి కేంద్రాలను తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తనిఖీ చేపట్టారు. గురువారం రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామంలో గల సిఎస్సి సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సేవా కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తుల దారుల నుండి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు అని సమాచారం రావడంతో ప్రత్యేకంగా తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులో దరఖాస్తు నిరంతరంగా కొనసాగుతుందన్నారు.



## కంబాపూర్లో ఇంటింటికి మొక్కలు పంపిణీ

**సూర్య పిట్లం**

పిట్లం మండలం కంబాపూర్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయితీ సిబ్బంది ద్వారా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్య దర్శి అంబయ్య మాట్లాడుతూ.. తమ పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి అంబయ్య, పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నేడు గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అభిషేకము, అర్చనలు నిర్వహించినట్టు తెలిపారు. మధ్యాహ్న హారతి అనంతరం మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు రైస్ కుక్కర్లు, కుర్చీలు వితరణ



**సూర్య,బీర్కూర్**

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరు అంగన్వాడి కేంద్రాలకు కందకుర్తి సంతోష్,ప్రేమ్ కుమార్,సురేష్ దాతలు ముందుకు రావడంతో వారి చేతుల మీదుగా రైస్ కుక్కర్లు మరియు కుర్చీలను పంపిణీ చేశారని అధ్యక్షుడు సీతాలే రమేష్ తెలిపారు. రాబోవు రోజులలో మరికొంతమంది దాతల సహకారంతో విద్యార్థులకు కావలసినటువంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సుమలత, సూపరిండెంట్ భాను ప్రకాష్, జోన్ చైర్మన్ కొట్టూరి సంతోష్, సీనియర్ లయన్ మేకల విట్టల్, గాలయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీ చందర్

**సూర్య,బీర్కూర్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ చందర్ సందర్శించారు. మండల సమైక్య ఆధ్వర్యంలో కుట్టిన దుస్తులను విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందుతున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన తెలిపారు. అనంతరం కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని అందుతున్నటువంటి సేవలను ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు సమయానికి సిబ్బంది హాజరుకావాలని రిజిస్టర్ లను పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాధికారి వెంకన్న, సూపరింటెండెంట్ భాను ప్రకాష్ ఉపాధ్యాయులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

